# సముద్ర మథనం - విశేష వస్తువులు



దేవ దానవులు కలిసి సముద్ర మథనం చేసిన సమయంలో బయలు పడిన విశేష వస్తువులు ఏమిటో మీకు తెలుసా పిల్లలూ ?

అవి ఏమిటో ఇప్పుడు చూద్దామా ?

మొదటగా హాలాహలం బయలుపడింది. శంభో శంకరుడు దానిని తన కంఠంలో నిలిపి జగతిని రక్షించాడు.



PDF created with pdfFactory trial version www.pdffactory.com

తరువాత "సుర" బయలుపడింది. దానిని దేవతలు తీసుకుని "సురలు" అనే నామం సార్ధకం చేసుకున్నారు. దైత్యులు దానిని తిరస్కరించడం వల్ల వారికి "అసురలు లేక అసురులు" అన్న పేరు సార్ధకం అయ్యింది అన్న మాట.

మూడవదిగా "ఉచ్చైశ్రవం" అనే దివ్య శక్తులు కల అశ్వం బయలుపడింది. దానిని ఇంద్రుడు తన ఆస్థిగా చేసుకున్నాడు.

నాలుగవదిగా "కౌస్తుభం" బయల్పడింది. అది విష్ణుమూర్తి కి అలంకారంగా మారింది

ఐదవ వస్తువుగా "చంద్రుడు లేక సోముడు" ఉద్భవించాడు.

ఆరవ వస్తువుగా "ధన్వంతరి" చేతిలో అమృత కలశంతో ఉద్భవించాడు. దీని కోసమే సురలు , అసురలు పోట్లాడుకోవటం మొదలుపెట్టగా విష్ణు మూర్తి మోహినీ అవతారం ధరించి , అమృతం దేవతలకు దక్కేటట్టు చేశాడు.అక్కడి నుంచి వీరి మధ్య బద్ధ శత్రుత్వం మొదలు అయ్యింది అన్న మాట.

ఏడవ వస్తువుగా "మహాలక్ష్మి" ఉదయించింది

ఎనిమిదవ వస్తువుగా "అప్సరసలు" ఉద్భవించారు

తొమ్మిదవ వస్తువుగా "సురభి లేక కామధేనువు" ఉద్భవించింది. ఈ కామధేనువు కోరిన వరాలన్నిటిని అనుగ్రహించే అపరిమితమయిన దివ్యశక్తి గల గోమాత.



PDF created with pdfFactory trial version www.pdffactory.com

పదవదిగా "పారిజాత వృక్షం" ఉద్భవించింది

పదకొండవదిగా "ఐరావతం" ఉద్భవించింది

పన్నెండవదిగా " దివ్య ఛత్రం" ఉదయించింది. దీనిని వరుణుడు తనదిగా చేసుకున్నాడు.

పద మూడవదిగా " దివ్య కుండలాలు" ఉదయించాయి. ఇంద్రుడు వీటిని అదితికి ఇచ్చాడు.

పదునాల్గవదిగా "ధవళాశ్వం" ఉదయించింది. దీనిని సూర్యుడు గ్రహించాడు.

పదిహేనవదిగా "దివ్య ధనస్సు" ఉదయించింది. దీనిని విష్ణు మూర్తి గైకొన్నాడు.

పదహారవదిగా " దివ్య శంఖం" ఉదయించింది. దీనిని విష్ణు మూర్తి గైకొన్నాడు

పదిహేడవదిగా "తులసి వృక్షం" ఉదయించింది.

పదునెనిమిదవదిగా " జ్యేష్ఠా దేవి" ఉద్భవించింది

పంతొమ్మిదవదిగా "నిద్రా దేవి" ఉదయించింది.

ఈ పై విశేషాలు అన్నీ వివిధ రకాల పురాణ కథలలో నుంచి సంకలనం చేయబడ్డాయి.



PDF created with pdfFactory trial version www.pdffactory.com

Keywords: dEvatalu, dAnavulu, daityulu, kaustubham, vishNu mUrti, ucchaiSravam, chandruDu, sOmuDu, jyEsThA dEvi, nidrA dEvi, tulasi vRksham, tulsai vriksham, tulasi chettu, laxmI dEvi, kunDalamulu, kunDalaalu, airAvatam, pArijAta vruksham, pArijAta vriksham, pArijAta chettu, kAmadhEnuvu, surabhi, sura, asurulu, asuralu, surulu, suralu, SivuDu, hAlAhalam, dhanvantari, aditi, dhanussu, dhavaLASwam, mOhinI avatAram, amrutam, amritam



PDF created with pdfFactory trial version www.pdffactory.com